Email : telangananaveenaofficial@gmail.com

Title Code : 12280

# తెలంగాణవీణ స్పాట్ ఎడిషన్

నిజం నిగ్గు తేలుద్దాం..

epaper.telanganaveena.com హైదరాబాద్ గురువారం 20.06.2024

## నేటి నుంచి రెండ్రోజుల పాటు జమ్మూ కాశ్మీర్ లో

# ప్రధాని మోడీ పర్యటన





తెలంగాణవీణ,జాతీయం

* నేటి నుంచి రెండ్రోజుల పాటు జమ్మూకాశ్మీర్ లో ప్రధాని మోడీ పర్యటన..
* పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభోత్సవం చేయనున్న ప్రధాని..
* అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొననున్న ప్రధాని మోడీ

నేడు భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జమ్మూ అండ్ కశ్మీర్ లో పర్యటించనున్నారు. సాయంత్రం 6 గంటలకు శ్రీనగర్‌లోని షేర్-ఇ-కాశ్మీర్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ సెంటర్ (SKICC)లో 'ఎంపవరింగ్ యూత్, ట్రాన్స్‌ఫార్మింగ్ కార్యక్రమంలో పాల్గొంటారు. అలాగే, జమ్మూ-కశ్మీర్‌లో పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవంతో పాటు శంకుస్థాపనలు ఆయన చేయనున్నారు. వ్యవసాయరంగానికి పెద్దపీట వేసే క్రమంలో వాటికి సంబంధించిన అనుబంధ రంగాల ప్రాజెక్టులను ఓపెనింగ్ చేస్తారని పీఎంఓ తెలిపింది. అలాగే, రేపు ఉదయం 6.30 గంటలకు శ్రీనగర్‌లోని SKICCలో 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో ప్రధాని మోడీ పాల్గొంటారు. ఇక, జమ్ము, కశ్మీర్ అభివృద్ధితో పాటు తన పర్యటనకు సంబంధించిన అంశాలపై ప్రసంగిచే అవకాశం ఉంది. ఆ తర్వాత అక్కడ ఏర్పాటు చేసిన సామూహిక యోగా సెషన్‌లో పాల్గొని యోగా యొక్క ఆవశ్యకతను గురించి తెలియజేయనున్నారు.

# అమరావతిలో సీఎం చంద్రబాబు పర్యటన



తెలంగాణవీణ, ఏపీ బ్యూరో

* సీఎంగా బాధ్యతలు స్వీకరించాక తొలి పర్యటనలో పోలవరం సందర్శన
* రెండో పర్యటనలో అమరావతిని పరిశీలిస్తున్న ముఖ్యమంత్రి
* ఈ పర్యటనలో పలు నిర్మాణాలు, రాజధాని ప్రాంత స్థితిగతుల్ని తెలుసుకోనున్న చంద్రబాబు

అమరావతి ప్రాంతంలో సీఎం చంద్రబాబు నాయుడు పర్యటిస్తున్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించాక తొలి పర్యటనలో పోలవరాన్ని సందర్శించిన ఆయన రెండో పర్యటనలో అమరావతిని పరిశీలించనున్నారు. ఈ పర్యటనలో పలు నిర్మాణాలు, రాజధాని ప్రాంత స్థితిగతుల్ని చంద్రబాబు తెలుసుకోనున్నారు. ఉదయం 11 గంటలకు ఉండవల్లి నివాసం నుంచి బయలుదేరిన చంద్రబాబు తొలుత ప్రజావేదిక శిథిలాల్ని పరిశీలించారు. అనంతరం ఉద్దండరాయునిపాలెంలో ప్రధాని మోదీ శంకుస్థాపన చేసిన ప్రాంతాన్ని సందర్శించారు. అక్కడి నుంచి సీడ్ యాక్సెస్ రోడ్, అసంపూర్తిగా మిగిలిన అఖిల భారత సర్వీసు అధికారులు, మంత్రులు, న్యాయమూర్తుల గృహ సముదాయాల్ని పరిశీంచారు. ఐకానిక్ నిర్మాణాల కోసం గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో పనులు మొదలు పెట్టిన ప్రాంతాలకు వెళ్తున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడతారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఇంట్లో ఈడీ సోదాలు..

తెలంగాణవీణ, హైదరాబాద్

* పటాన్ చెరువు ఎమ్మెల్యే ఆయన సోదరుల ఇళ్లపై ఈడీ దాడులు..
* పటాన్ చెరువు ఎమ్మెల్యే ఆయన సోదరుడు కాంట్రాక్టర్లలో సోదాలు..
* ఎమ్మెల్యే సోదరుడు గూడెం మధుసూదన రెడ్డి ఇళ్లలో తనిఖీలు..
* ఎమ్మెల్యే తో పాటు సోదరుడికి పెద్ద ఎత్తున మైనింగ్ బిజినెస్..



ఈడీ సోదాల వ్యవహారం తెలంగాణలో మరోసారి చర్చనీయాంశంగా మారింది. పటాన్ చెరువు బీఆర్ఎస్ ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఇంట్లో ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. అదే సమయంలో ఆయన సోదరుడు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఇంట్లో గురువారం తెల్లవారుజాము నుంచి ఈడీ అధికారులు సోదాలు చేపట్టారు. ఇద్దరు సోదరులు మైనింగ్, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు. ఇటీవల ఓ కేసులో గూడెం మధు అరెస్ట్ అయిన సంగతి తెలిసిందే. నిజాంపేటలోని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఇంట్లోనే కాకుండా.. నిజాంపేటలోని వారి బంధువుల ఇళ్లలో కూడా సోదాలు కొనసాగుతున్నాయి. ఎమ్మెల్యే సోదరుడు మధుసూదన్ రెడ్డి ఇంటితో పాటు 8 చోట్ల సోదాలు కొనసాగుతున్నాయి. ఎమ్మెల్యేకు సంబంధించిన సంతోష్ గ్రానైట్ కంపెనీలో తనిఖీలు చేపట్టారు. లగ్గారం గ్రామ సమీపంలో ఉన్న కార్యాలయంలో కూడా సోదాలు చేపట్టారు. అక్రమ మైనింగ్ పైన ఇప్పటికే మధుసూదన్ రెడి తోపాటు మైపాల్ రెడ్డి పై కేసు నమోదైన విషయం తెలిసిందే.. గతంలోని సంగారెడ్డి కలెక్టర్ అక్రమ మైనింగ్ లపై విచారణ కొనసాగుతుంది. ఆర్డిఓ నేతృత్వంలో జరిగిన విచారణలో అక్రమ మైనింగ్ గుర్తించారు. లగ్డారంలో నమోదైన కేసు ఆధారంగా సోదాలు చేస్తున్న ఈడీ అధికారులు వెల్లడించారు. పెద్ద ఎత్తున బినామీల పేర్లతోటి ఆస్తులు కూడబెట్టినట్లు గుర్తించారు. బినామీ పేర్లతోటి మైనింగ్ వ్యాపారాలు చేస్తున్నట్టు గుర్తింపు. రియల్ ఎస్టేట్స్ వ్యాపారంలో బినామీ పేర్లతోటి పెట్టుబడులు పెట్టినట్లు ఈడీ అధికారులు గుర్తించారు.

## జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవంలో పాల్గొన్న మంత్రులు..

తెలంగాణవీణ, హైదరాబాద్



జాతీయ నులిపురుగుల దినోత్సవం పురస్కరించుకొని లోని రాజ్ భవన్ పాఠశాల విద్యార్థులకు టాబ్లెట్ లను రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ మంత్రి దామోదర్ రాష్ట్ర రవాణా శాఖ ప్రభాకర్ గారితో కలిసి ఈ సందర్భంగా మంత్రి రాజనర్సింహ ఆరోగ్యమే మహాభాగ్యం నిర్మూలన ను హైదరాబాద్ ప్రభుత్వ ఆల్బెండజోల్ వైద్య, సంక్షేమ శాఖ రాజనర్సింహ, మంత్రి పొన్నం పంపిణీ చేశారు. దామోదర్ మాట్లాడుతూ.. అన్నారు ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని విద్యార్థులకు సూచించారు. పిల్లల శారీరక ఎదుగుదలకు సంబంధించి డీ వార్మింగ్ టాబ్లెట్స్ ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రమాణాలతో కూడిన విద్య, వైద్య ను అందిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలకు, ఆసుపత్రులకు ప్రజలే ఓనర్లరన్నారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమం, విద్య, వైద్యానికి కోట్ల రూపాయలను వెచ్చిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా స్కూల్ విద్యార్థులకు స్వయంగా డివార్మింగ్ టాబ్లెట్లను మంత్రులు దామోదర్ రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్ వేశారు. వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 95 లక్షల ఆల్బెండజోల్ టాబ్లెట్లను విద్యార్థులకు అన్ని ప్రభుత్వ పాఠశాలలో, కళాశాలలో అంగన్వాడి సెంటర్ లలో 1వ సంవత్సరం నుండి 19వ సంవత్సరాల వయసు గల పిల్లలకు టాబ్లెట్లను అందిస్తున్నామన్నారు. నేటి నుండి జూన్ 27 వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నమన్నారు. ఆరోగ్యవంతమైన పిల్లల కోసం ఆల్బెండజోల్ టాబ్లెట్ వేయించాలని వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు దానం నాగేందర్, రాజ్ భవన్ కార్యదర్శి బుర్రా వెంకటేశం, వాకాటి కరుణ, వైద్య ఆరోగ్య శాఖ ప్రభుత్వ కార్యదర్శి క్రిస్టినా, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్ వి కర్ణన్, కలెక్టర్ అనుదిప్ దురశెట్టి, స్థానిక కార్పొరేటర్ విజయ రెడ్డి, వైద్యశాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## జలవనరులశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన రామానాయుడు

* సచివాలయంలో నాలుగో బ్లాక్‌లో బాధ్యతల స్వీకరణ
* చంద్రబాబు, పవన్, లోకేశ్‌కు ధన్యవాదాలు
* పోలవరం ప్రాజెక్టును వైసీపీ ప్రభుత్వం 20 ఏళ్లు వెనక్కి నెట్టిందని ఆరోపణ
* గుర్రపుడెక్క తొలగింపు, పూడికతీత ఫైలుపై తొలి సంతకం పెట్టిన రామానాయుడు



## క్లింకార ఫస్ట్ బర్త్‌డే... ఎమోషనల్ వీడియో షేర్ చేసిన ఉపాసన

టాలీవుడ్ క్యూట్ కపుల్స్ రామ్ చరణ్ ,ఉపాసన దంపతుల ముద్దుల తనయ క్లింకార మొదటి పుట్టినరోజు నేడు. ఈ సందర్భంగా మెగా కుటుంబంలో మరోసారి పండగ వాతావరణం నెలకొంది. మెగా ప్రిన్సెస్ ఫస్ట్ బర్త్‌డే సందర్భంగా ఆ ఇంట సంబరాలు అంబరాన్నంటాయి. ఇదే సమయంలో క్లింకారకు పుట్టినరోజు శుభాకాంక్షలు కూడా వెల్లువెత్తుతున్నాయి.తన ముద్దుల కూతురి ఫస్ట్ బర్త్‌డే సందర్భంగా ఉపాసన ఓ ఎమోషనల్ వీడియో షేర్ చేసింది. 'నా ప్రియమైన క్లింకారకు పుట్టినరోజు శుభాకాంక్షలు. నీ రాక మా జీవితాల్లో మరింత సంతోషాన్ని తీసుకొచ్చింది' అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ఇక వీడియోలో చరణ్, ఉపాసన ఇద్దరూ ప్రెగ్నెన్సీ నుంచి బేబీ పుట్టేంతవరకూ వారి ఫీలింగ్స్‌ను అందులో వివరించారు. అలాగే ఉపాసన ఫ్యామిలీ.. చరణ్ ఫ్యామిలీ మెంబర్స్ క్లింకారా గురించి చెప్పుకొచ్చారు. 'ప్రతి ఒక్కరూ మా పిల్లల గురించి అడిగేవారు. పెళ్లైన 11 ఏళ్ల తర్వాత పాప జన్మించడం సంతోషంగా ఉంది. తనను ఫస్ట్ టైం ఎత్తుకున్నప్పుడు మర్చిపోలేని అనుభూతి' అంటూ పాపతో తన జర్నీ గురించి చెబుతూ చరణ్ ఎమోషనల్ అయ్యారు. ఇక వీడియోలో వారి పెళ్లి సహా ప్రెగ్నెన్సీ నుంచి పాప పుట్టిన తర్వాత బారసాల వరకూ మధురమైన క్షణాలను చూపించారు. ప్రస్తుతం ఈ వీడియో తెగ వైరల్ అవుతోంది.

